# అన్ని వర్గాలను ఆకట్టుకున్న మ్యానిఫెస్టో



దండేపల్లి : ఎమ్మెల్యే దివాకర్‌రావు సమక్షంలో పార్టీలో చేరిన వివిధ గ్రామాల నాయకులు

- బీఆర్ఎస్‌తోనే మరింత ప్రగతి సాధ్యం
- మరోసారి కారు గుర్తునే గెలిపించాలి
- ప్రతి పక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు
- మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు
- సీతారాంపల్లిలో ఇంటింటా ప్రచారం
- దండేపల్లిలో పలువురు బీఆర్ఎస్‌లో చేరిక

సీసీసీ నస్పూర్, అక్టోబర్ 16 : సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజలను అమితంగా ఆకట్టుకుంటున్నదని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పేర్కొన్నారు. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపల్లిలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామంలోని ఇంటింటా తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాలు, సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత మ్యానిఫెస్టో హామీలతో పాటు ప్రజల అవసరాలకు అనుగునంగా ఇవ్వని హామీలను అమలు చేస్తారని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతి పక్షాలకు నిద్రపట్టడంలేదని, ఇచ్చిన హామీలన్నీ సీఎం కేసీఆర్ అమలు చేస్తాడనే ప్రజల్లో బలమైన నమ్మకం ఉందన్నారు. మ్యానిఫెస్టోపై ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ప్రచారం చేసే అవకాశం ఉంటుందని, ప్రజలు వారి మాటలు నమ్మవద్దని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి జరిగిందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో బడుగు బలహీనవర్గాలు, ఉద్యోగులు, సింగరేణి కార్మికులు, సామాన్య ప్రజలంతా సంతోషంగా జీవిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో గుండాయిజం, రౌడీయిజం చేసే నాయకులను ప్రజలు నమ్మబోరని అన్నారు. మంచిర్యాల నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమని పేర్కొన్నారు. ప్రజలంతా ఆలోచించి అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కౌన్సిలర్ వంగ తిరుపతి, నాయకులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, అన్నయ్య, సిరిపురం రామన్న, ఒడ్నాల రాజమల్లు, దెబ్బటి రామన్న, జాడి భానుచందర్, ధర్ని శంకర్, పానుగంటి సత్తయ్య, సోమిశెట్టి రామన్న, మల్లెత్తుల రాజేంద్రపాణి, గుంట జగ్గయ్య, దగ్గుల మధు, బండి తిరుపతి, వడ్లకొండ రవి, తదితరులు పాల్గొన్నారు.

### లింగాపూర్‌లో..

దండేపల్లి, అక్టోబర్16 : దండేపల్లి మండలం లింగాపూర్‌లో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే దివాకర్‌రావు పర్యటించారు. ఇంటింటా తిరుగుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రజా శ్రేయస్సు కోసం అమలయ్యే హామీలను మ్యానిఫెస్టోలో ప్రకటించారన్నారు. పనిచేసే నాయకులను మరింత ప్రోత్సహించాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో రానున్నది కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కారేనని పేర్కొన్నారు. మంచిర్యాల గడ్డపై గులాబీ జెండా ఎగరాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అనిల్, పీఏసీఎస్ చైర్మన్ కాసనగొట్టు లింగన్న, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

### మరింత కష్టపడి పనిచేయండి

రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం మరింత కష్టపడి పని చేయాలని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు కోరారు. మండలంలోని లక్ష్మీకాంతాపూర్, బిక్కనగూడెంకు చెందిన పలువురు ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించాలన్నారు. కార్యక్రమంలో నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కాసనగొట్టు లింగన్న, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



బాల్క సుమన్‌కు మద్దతు తెలుపుతున్న మహిళలు

# సుమనన్నకే మా మద్దతు

- ప్రకటించిన భీమారం మండలంలోని పలువురు మహిళలు

భీమారం, అక్టోబర్ 16 : మండలకేంద్రంలోని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సరోత్తం రెడ్డి స్వగృహానికి మండలంలోని వివిధ గ్రామాల మహిళలు సోమవారం తరలివచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమనన్నకు తమ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సుమనన్న చేస్తున్న అభివృద్ధిని చూసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర నాయకుడు సరోత్తం రెడ్డిని శాలువాలతో సన్మానించి, బీఆర్ఎస్ పార్టీ కోసం పని చేస్తామని మాట ఇచ్చారు. బీఆర్ఎస్ నాయకులు భూక్యా రాజ్‌కుమార్ నాయక్, దాసరి మధునయ్య, రవి, ఉడుత సంతోష్, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన మహిళలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

- ప్రజలకు మేలు చేసేలా మ్యానిఫెస్టో
- రాష్ట్రంలో మరోసారి అధికారం మాదే
- కుమ్రం భీం ఆసిఫాబాద్ జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, అక్టోబర్ 16 : రాష్ట్రంలోని నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో రూపొందించిందని కుమ్రం భీం ఆసిఫాబాద్ జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోనే ఎక్కడా లేని పథకాలు ఇక్కడే అమలు చేశామన్నారు. ఈ పథకాల వల్లే బీఆర్ఎస్ ప్రభుత్వం ముడోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ మ్యానిఫెస్టోను ప్రజలకు అర్థమయ్యాలే వివరిస్తామని చెప్పారు. అనంతరం పట్టణాధ్యక్షుడు వీవీ ప్రసాద్ మాట్లాడుతూ పథకాలు మరింత అందాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. సమావేశంలో నాయకులు నిజామొద్దీన్ బాబా, కీర్తి శ్రీనివాస్, వసీం అహ్మద్, శివ ప్రసాద్, సునీల్, మెహబూబ్, ఇమమొద్దీన్ అబిబ్, సిద్ధిఖీ పాల్గొన్నారు.

# తనిఖీలు పకడ్బందీగా చేపట్టండి

- నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలు సీజ్ చేయాలి
- కుమ్రం భీం ఆసిఫాబాద్ ఎస్పీ సురేశ్‌కుమార్
- వాంకిడి చెక్‌పోస్టును పరిశీలించి సిబ్బందికి సూచనలు

వాంకిడి, అక్టోబర్ 16 : వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ ఎస్పీ కే సురేశ్ కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని చెక్‌పోస్టును సోమవారం సందర్శించారు. వాహనాలను ఆపి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో నగదు, మద్యం, ఇతరాత్రా అక్రమ రవాణాను అడ్డుకునేందుకు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నామన్నారు. ప్రజలెవరైనా అత్యవసర సమయంలో రూ.50 వేలకు మించి తీసుకెళ్లాల్సి వస్తే తప్పకుండా దానికి సంబంధించిన ఆధారాలు వెంట తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమించిన వాటిని సీజ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే రూ.4,43,500లు స్వాధీనం చేసుకునట్లు వాంకిడి ఎస్ఐ సాగర్ తెలిపారు. ఆయన వెంట వాంకిడి సీఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఎన్నికల విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి




సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దాసరి వేణు

- ఆసిఫాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ వేణు
- అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లతో సమీక్ష

ఆసిఫాబాద్ టౌన్, అక్టోబర్ 16 : ఎన్నికల విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఆసిఫాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ దాసరి వేణు అన్నారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆర్డీవో సురేశ్‌తో కలిసి రెవెన్యూ అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లతో ఎన్నికల నిర్వహణపై సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 597 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అధికారులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, సీ – విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను రిజిష్టర్‌లో నమోదు చేయాలని, అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పోలింగ్ రోజు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా సౌకర్యాలు కల్పించాలని, గర్భిణులు, దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే దివ్యాంగులు, వయోవృద్ధులు తమ ఓటు హక్కును ఇంటి నుంచే వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎన్నికల విధుల్లో కంప్యూటర్ ఆపరేటర్లు కీలకమని, వాహనాల అనుమతి, అభ్యర్థుల అఫిడవిట్ వివరాలు కంప్యూటర్ లో నమోదు చేసే సమయంలో జాగ్రత్తలు వహించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు, నోడల్, రెవెన్యూ అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన సంబంధిత అధికారులు

# ఈవీఎం స్ట్రాంగ్ రూంల పరిశీలన



ఈవీఎం స్ట్రాంగ్ రూంలను పరిశీలిస్తున్న మంచిర్యాల డీసీపీ, జైపూర్ ఏసీపీ, ఆర్వో

చెన్నూర్, చెన్నూర్ రూరల్, అక్టోబర్ 16 : మండలంలోని కిష్టంపేట డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూంలను మంచిర్యాల డీసీపీ సుదీర్ రాంనాథ్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి సిడాం దత్తు, జైపూర్ ఏసీపీ మోహన్ సోమవారం పరిశీలించారు. స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రతను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. వారి వెంట తహసీల్దార్ మల్లికార్జున్, భీమారం తహసీల్దార్ విశ్వంబర్, సీఐ వాసుదేవరావు రావు, ఎన్నికల డీటీ లక్ష్మీనారాయణ ఉన్నారు.